.... నిపుణ పేజీల్లో ....


- సహజ వృద్ధి రేటు అంటే ఏమిటి?
- 2011లో దేశంలో సగటు ఎంఎంఆర్?
- దేశంలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం ?
- దేశంలో 'సిటీ ఆఫ్ లేక్స్' ఏ నగరం?
- ఐఎండీ ఎల్లో అలెర్ట్ దేన్ని సూచిస్తుంది?



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



- 2 వేల నోట్ల మార్పిడి గడువు పొడిగింపు
- సొంత సర్కారుపైనే మణిపూర్ బీజేపీ నేతల ఫైర్
- త్రిపురలో తెరపైకి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం
- షట్‌డౌన్ అంచున అగ్రరాజ్యం అమెరికా
- ఉస్మానియా వర్సిటీకి ఐఎస్‌వో గుర్తింపు

-లోపలి పేజీల్లో..



ఆదివారం SUNDAY 1.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+16/12 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16 +16/12 + 32 Pages Sunday supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 117 ‖ వెల (Price) రూ.8.00 | విదియ

ఆదివారం, సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-05. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: విదియ ఉదయం 9-42 వరకు, తదుపరి తదియ. నక్షత్రం: అశ్విని రాత్రి 7-27 వరకు. వర్జ్యం: పగలు 3-45 నుంచి సాయంత్రం 5-14 వరకు, పునర్ వర్జ్యం: తెల్లవారుజామున 4-39 నుంచి మర్నాడు ఉదయం 6-11 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-34 నుంచి సాయంత్రం 6-04 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-28 నుంచి సాయంత్రం 5-16 వరకు. అమృతకాలం: పగలు 12-45 నుంచి పగలు 2-15 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# కర్ణాటకలో కాంగ్రెస్ ట్యాక్స్

5 రాష్ట్రాల ఎన్నికల్లో ఫండింగ్ కోసమే?


## గైడెన్స్ వ్యాల్యూ పేరిట యథేచ్ఛగా పన్నువాత

**బెంగళూరు సుదూర జాగాలపైనా 50% ట్యాక్స్**

**భవిష్యత్తులో భూముల ధరలకు ఇప్పుడే పన్ను మోత**

**అభివృద్ధే లేదు.. ఇదేం ట్యాక్స్ అంటున్న బిల్డర్లు**

**అయినా ఏకపక్షంగా ముందుకెళ్తున్న ఆ రాష్ట్ర సర్కారు**



" కర్ణాటకలో అలవిగాని హామీలిచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక చతికిలపడుతున్నది. వెనుకటికి ఔరంగజేబు జుట్టుమీద పన్ను వేసినట్టు కొత్త కొత్త పన్నులువేసి ప్రజలనడ్డిని విరుస్తున్నది. అందులో భాగంగా తీసుకువచ్చిందే 'గైడెన్ వ్యాల్యూ' ట్యాక్స్. ఒక్కమాటలో చెప్పాలంటే.. భవిష్యత్తులో ఎప్పటికైనా మీ ఏరియా అభివృద్ధి చెందుతుంది కాబట్టి, అందుకు ఇప్పుడే పన్ను కట్టండి అంటూ వసూలు చేస్తున్నదే ఈ గైడెన్ వ్యాల్యూ ట్యాక్స్. బీజేపీ సర్కారు 40 శాతం కమీషన్‌రాజ్‌కు భయపడి.. ఏదో ఉద్ధరిస్తుందని కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చుకున్న కర్ణాటక ప్రజల పరిస్థితి చివరకు పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్టయ్యింది!

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): కర్ణాటకలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పన్నుల వాత మొదలుపెట్టింది. ఖజానాను నింపుకోవడమే లక్ష్యంగా బెంగళూరు పరిసర ప్రాంతాల్లోని కమర్షియల్ స్థలాలపై పన్నును 25-70 శాతం మేర పెంచింది. 'గైడెన్స్ వ్యాల్యూ' పేరుతో ఈ పెంపునకు సిద్ధమైంది. అక్టోబర్ 1 (ఆదివారం) నుంచి కొత్త విధానం అమల్లోకి వస్తుందని వెల్లడించింది. ప్రభుత్వం తాజా నిర్ణయంతో బెంగళూరులోని ఎలక్ట్రానిక్, స్మార్ట్ సిటీ ప్రాంతంలో 50 శాతం నుంచి 70 శాతం వరకు పన్ను భారం పెరిగినట్టు బిల్డర్లు చెప్తున్నారు. ఎలక్ట్రానిక్ సిటీలో చదరపు అడుగుకు రూ. 500- 750 వరకు పన్ను పెంచినట్టు సమాచారం. బెంగళూరుకు దూరంగా, ఇంకా మౌలిక వసతులు కూడా ఏర్పాటుచేయని ఏడు జోన్లలోని జాగాలపై 50 శాతం మేర పన్ను పెంచడం విమర్శలకు తావిస్తున్నది. ఈ స్థలాల్లో మెట్రో, ఎకనమిక్ కారిడార్ ప్రతిపాదనలు ఉన్నాయని, దీంతో భవిష్యత్తులో › 2వ పేజీలో

### ఇది పొలిటికల్ ఎలక్షన్ ట్యాక్స్

కర్ణాటకలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తెరలేపింది. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో నిధుల సమీకరణకు బెంగళూరు బిల్డర్లపై పొలిటికల్ ఎలక్షన్ ట్యాక్స్‌ను ప్రతి చదరపు అడుగుకు రూ.500 చొప్పున పన్ను విధిస్తున్నది. గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్.. స్కాముల వారసత్వంతో స్కాంగ్రెస్‌గా మారి పోయింది. కర్ణాటక నిధులను తీసుకొచ్చి తెలంగాణలో ఎంత వెదజల్లినా ఇక్కడి ప్రజలను మోసం చేయలేరు. తెలంగాణ ప్రజలు స్కాంగ్రెస్‌ను తిరస్కరిస్తారు.

\- మంత్రి కేటీఆర్



శనివారం ఖమ్మంలో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో మంత్రి పువ్వాడ, ఎంపీ నామానాగేశ్వరరావు తదితరులు

# ఆరిపోయే దీపం ఆ పార్టీ

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు.. దింపుడు కల్లం ఆశలే

కాంగ్రెస్ వస్తే మూడు గ్యారెంటీలు ఖాయం

ఒకటి.. పంటలకు మూడు గంటల కరెంటు

రెండు.. సీల్డ్ కవర్ ముఖ్యమంత్రి విధానం

మూడు.. అవినీతి, కుంభకోణాల పర్వం

తెలంగాణ ఎన్నికలకు కర్ణాటక నుంచి డబ్బు సంచులు మోసుకొస్తున్న కాంగ్రెస్ నేతలు

వాళ్లది హై కమాండ్, లో కమాండ్, న్యూ కమాండ్ సంస్కృతి: మంత్రి కేటీఆర్

ఖమ్మంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

" ఎన్టీఆర్ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు. తెలుగువాళ్లపై ప్రపంచ దృష్టిపడేలా చేశారు. ఇప్పుడు కేసీఆర్ తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి దేశం దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఎన్టీఆర్ జీవితంలో ఎన్నో సాధించినా మూడోసారి సీఎం కాలేకపోయారు. ఆ రికార్డును కేసీఆర్ సాధిస్తారు. కేసీఆర్‌కు ఉన్న ప్రజాదరణ చూసి ఎన్టీఆర్ ఆత్మ శాంతిస్తుంది. - మంత్రి కేటీఆర్

ఖమ్మం, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ఆరిపోయే దీపం.. శవం లాంటిదని అని మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కే తారక రామారావు అన్నారు. ఆ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు దింపుడు కల్లం ఆశలు మాత్రమేనని ఎద్దేవా చేశారు. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌తో కలిసి కేటీఆర్ శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. మున్నేరుపై తీగల వంతెన, ఆర్సీసీ వాల్స్, నగరంలో పలుచోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గోళ్లపాడు చానెల్‌పై ఏర్పాటు చేసిన పార్కులను ప్రారంభించారు. అనంతరం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో సభ నిర్వహించారు. కొణిజర్ల మండలం అంజనాపురంలో గోద్రెజ్ కంపెనీ నిర్మించనున్న పామాయిల్ ఫ్యాక్టరీకి భూమిపూజ చేశారు. సత్తుపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ › 2వ పేజీలో

### భరత్ భూషణ్ కుటుంబానికి కళల గూడు

ఛాయా చిత్రకారుడి భార్య పేరుమీద డబుల్ బెడ్రూం

పేదరికం చూసి చలించిన సీఎం

సాయానికి కేటీఆర్‌కు ఆదేశం

ఉత్తర్వులు జారీచేసిన సర్కారు

› 5

### సింగరేణి బదిలీ వర్కర్ల రెగ్యులరైజ్

జనరల్ మజ్దూర్లుగా 2,266 మంది క్రమబద్ధీకరణ

యాజమాన్యం ఉత్తర్వులు జారీ

› iv

### రేషన్ డీలర్ల కమీషన్ పెంపు

హామీని నిలబెట్టుకున్న సర్కారు

కమీషన్ పెంచుతూ ఉత్తర్వులు

టన్ను రూ.1,400కు పెంపు

17 వేల మంది డీలర్లకు లబ్ధి

› iv

### బీహెచ్‌ఎంఎస్‌లో లోకల్ కోటా

ఎంబీబీఎస్ తరహాలో సీట్ల కేటాయింపు

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

› 6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 65 per dozen | 124 | 212 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 146 | 241 |

Conditions Apply

Issued in the interest of consumers


# పదేండ్ల నాటి మాట మోదీ నీటిమూట

పాలమూరు గడ్డపై పదేండ్ల కిందట ఎన్నికల ఆర్భాటంగా హామీలిచ్చిన మోదీ.. ఇప్పటికీ నెరవేర్చలేదు. పదేండ్ల తర్వాత ఇక్కడికి వస్తున్న సందర్భంగా 2014 ఏప్రిల్ 22న ఆయన మాట్లాడిన మాటలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. నాడు మోదీ మాట్లాడుతూ..

'తెలంగాణలో యువకులు వందల సంఖ్యలో ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. అవి కాంగ్రెస్ పాప ఫలితం. తెలంగాణకు ఇప్పుడేం కావాలి? తెలంగాణ అభివృద్ధి చెందాలి. ఇక్కడ రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి? రైతులకు నీళ్లు ఉంటే మట్టిలో బంగారం పండిస్తరు.

" రాహుల్‌గాంధీ నిన్న వచ్చాడు. ఎన్నికల్లో గెలిపించండి పాలమూరు ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తా అని వాగ్దానం చేశాడు. మరి గత పదేండ్లుగా ఏం చేశావ్? పండుకున్నవా? మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నది కదా.. ఎందుకు చేయలేదు?

వాళ్లు రైతుల గురించి పట్టించుకోరు. బాధ తెల్వదు. మాకు మద్దతివ్వండి.. నీళ్లు ఇస్తాం. కరెంటు ఇస్తాం' అని వ్యాఖ్యానించారు.



మోదీజీ.. ఈ మాటలు గుర్తున్నయా?

ఈ పదేండ్లలో పాలమూరుకు మీరేం చేశారు?

కృష్ణా జలాల్లో వాటా ఎందుకు తేల్చలేదు?

పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఏది?

ఇప్పుడేం తెస్తున్నరు? తెలంగాణకు ఏమిస్తరు?

# వెయ్యి కోట్ల భూమికి సర్కారు రక్ష

## 50 ఎకరాల కబ్జాకు పన్నాగం.. తిప్పికొట్టిన రాష్ట్ర ప్రభుత్వం

**బోగస్ ఉత్తర్వులు, రశీదులతో కబళించేందుకు కుట్ర**

**ఏకంగా హైకోర్టునే మోసగించేందుకు ప్రయత్నాలు**

**2007లోనే తెలంగాణ ఏర్పడినట్టు తప్పుడు రశీదులు**

**పిటిషనర్ల నిర్వాకాన్ని హైకోర్టుకు నివేదించిన ఏజీ**

**వారివన్నీ కుటిల యత్నాలేనని ఆధారాలతో రుజువు**

**తదుపరి విచారణ 13కు వాయిదా వేసిన హైకోర్టు**



హైదరాబాద్/హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా 50 ఎకరాలు! రూ.1,000 కోట్లకుపైగా విలువైన ఈ భూములకు బోగస్ కోర్టు ఉత్తర్వులతో ఎసరు పెట్టేందుకు ఇద్దరు వ్యక్తులు పన్నాగం పన్నారు. నకిలీ ఇంటి పన్ను రశీదులు, విద్యుత్తు బిల్లుల సమర్పించి కోర్టునే తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారు. ఈ భారీ బాగోతాన్ని తెలంగాణ ప్రభుత్వం చాకచక్యంగా తిప్పికొట్టింది. బోగస్ కోర్టు ఉత్తర్వులు, తప్పుడు రశీదుల గుట్టును రట్టు చేసింది. ఆ భూములు ప్రభుత్వానివేనని పక్కా ఆధారాలతో సమర్థంగా వాదనలు వినిపించింది. ఇదీ.. పైగా › 2వ పేజీలో